# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 326 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.25.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## చిన్న ఉద్యోగం అని చులకన భావనతో చూడొద్దు హరీశ్‌రావు



**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 24**

హరీష్ రావు సిద్ధిపేట, చిన్న ఉద్యోగం అని చులకన భావంతో చూడవద్దు, ఇంటిని వీడి అడుగు బయట పెట్టండి అని మహిళలను ఉద్దేశించి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. నీవు నీ కాళ్ళమీద నిలబడ్డప్పుడు మాత్రమే ప్రశ్నించగల్గుతావ్, బ్రతకగలుగుతావ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో మహిళా జాబ్ మేళాను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి వందలాది మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జీవితంలో ఎవరైనా మొదటి అడుగుతోనే ప్రారంభిస్తారు. ఎన్నో విజయగాథలు చూసి, అనుభవంతో చెబుతున్నాను. టాటా, బిర్లా వంటి పెద్ద పెద్ద బిలినీయర్లు చిన్నచిన్న జాబ్‌లతోనే జీవితం ప్రారంభించారు. చిన్న ఉద్యోగమైనా నీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది, ఇది మీకు జీవితంలో మొదటి అడుగు మాత్రమే. ఇందులో నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి.. అవి సిద్ధిపేట పిల్లలకు రావాలనేది నా ఆలోచన. జాబ్ మేళ ద్వారా జీవితంలో ముందుకు సాగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పింది. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ వేసినవాటికి సర్టిఫికెట్స్ మాత్రమే ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రుణమాఫి, తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఎనుములను నమ్మితే అన్ని ఎగావేతలే అని ప్రజలకు తెల్సిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చాం. పేదరికం నుండి వచ్చిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించింది. అడుగు ముందుకు వేయండి మీకు ఎం ఇబ్బంది ఉన్న నేను చూసుకుంటానని హరీశ్‌రావు భరోసానిచ్చారు.

## సమాఖ్య స్ఫూర్తిపై డీలిమిటేషన్ దాడి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** వరంగల్: కేంద్రం చేయాలనుకుంటున్న డీలిమిటేషన్.. భారత సమాఖ్య స్ఫూర్తిపై దాడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ అభివర్ణించారు. ఆదివారం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పూర్వ నేతలు డాక్టర్ రంగారావు, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఈసంపల్లి బాబు, అరుణశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెన్నైలో డీలిమిటేషన్‌పై ఒక సమావేశం జరిగిందని, డీలిమిటేషన్ దేశ సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేస్తున్నదని, ఈ దాడిని ఏ శైలిలో ప్రజలకు వివరించగలమని ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశ ఔన్నత్యాన్ని చాటిందని, అలాంటి దేశంలో నేడు ఒకే జాతి, ఒకే మతం, ఒకే ఎన్నికలు అంటూ కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాన్ని వ్యతిరేకించడం కాదని, మత ఉన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. దేశంలో లౌకికవాదం, స్వేచ్ఛపై దాడి జరుగుతుందన్నారు.


## ఉద్యోగ నియామకాల్లో స్వర్ణ యుగమిది




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24**

అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 54,868 ఉద్యోగాలు భర్తీ చేసిన కాంగ్రెస్ సర్కార్ ఇది తెలంగాణ ప్రభుత్వం కొలువుల పరిధిలో కొత్త చరిత్ర. యువ జీవితాల్లో వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం డాక్టర్ ధనసరి సీతక్క (పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి పారుదల మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)

## బెట్టింగ్ యాప్స్‌పై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నంబర్ ఇదే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24**

ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమాదాల నుంచి పౌరులను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెట్టింగ్ యాప్స్ మోసాలకు గురైనా లేదా మీకు కనిపించే బెట్టింగ్ యాప్స్‌పై 8712672222 నెంబర్‌కు వాట్సాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు.

## టీ స్టాల్ ఓపెన్ చేసిన కేటీఆర్.. కలెక్టర్ కు దిమ్మతిరిగేలా..!!

కేటీఆర్ మంచి మనసు చాటుకున్నాడు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు కేటీఆర్. సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసారు కేటీఆర్. కలెక్టర్ టీ స్టాల్ తీసివేయడంతో ఉపాధి కోల్పోయాడు బాధితుడు శ్రీనివాస్. ఇచ్చిన హామీ మేరకు ఈరోజు సాయంత్రం టీ స్టాల్ ప్రారంభించారు కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24**

గతంలో చిరు వ్యాపారులపై జెసిబిలు ప్రయోగించారు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద కేటీఆర్ ఫోటో పేరు ఉన్న కారణంగా టీ స్టాల్‌ను తొలగించడమే కాదు, పూర్తిగా ఆ టీ స్టాల్‌ను కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించింది మున్సిపల్ సిబ్బంది. ఈ తరుణంలోనే సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసారు కేటీఆర్. ఇచ్చిన మాట ప్రకారం సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేయించారు కేటీఆర్.

# 27 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

## రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 24**

పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ. 1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు. ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.లి

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఎంజీ రోడ్డ ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు.

జిల్లాలలో ముస్లిం మైనారిటీల జనాభా ప్రాతిపదికన ఇఫ్తార్ కోసం నిధుల కేటాయింపు జరిగింది. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, కృష్ణా కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు,ప్రకాశం కురూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతపురంకు రూ.3. 50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది.

## రేషన్ కార్డు ఉన్నవారికి అతి భారీ గుడ్ న్యూస్. ఏప్రిల్ నుంచి పండగే.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24**

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మార్చి 30వ తేదీన హుజూర్ నగర్ పట్టణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వచ్చే ఏప్రిల్ నెల నుంచి నెలకు ఆరు కేజీల సన్న బియ్యం అందజేస్తామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ఈ పథకంతో రాష్ట్రంలోని సుమారు 84 శాతం మంది ప్రజలు లబ్ధి పొందుతారని స్పష్టం చేశారు. గతంలో రేషన్ ద్వారా అందజేసిన దొడ్డు బియ్యం (మోట బియ్యం) ప్రజలకు అంతగా నచ్చకపోవడంతో, దాన్ని అమ్మేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. కానీ సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజల ఆహార భద్రతను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రజలు స్వచ్ఛమైన, నాణ్యమైన బియ్యాన్ని తినే అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు పోషకాహారం అందించేందుకు, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన తెలిపారు. నీటి, పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కృష్ణా నదీ జలాల్లో కొంత మేర నీటి కొరత నెలకొన్నా, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శ్రీశైలం జలాశయం నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని విడుదల చేస్తున్నామని, ఆ నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి చేరుస్తామని తెలిపారు. ఈ చర్యల వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో నీటి కొరత కొంతవరకు తగ్గుతుందని మంత్రి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి, రైతులకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. నిర్విఘ్నంగా తాగునీరు, సాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద ఒక్క ఎకరం భూమి కూడా ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే బోర్లు ఆధారంగా సాగు చేసే రైతులకు మాత్రం ప్రభుత్వం బాధ్యత తీసుకోదని స్పష్టం చేశారు. ఈ ఎండాకాలంలో రైతులు ఎంత మేరకు వరి పంట వేయాలో అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. ప్రాజెక్టుల కింద సాగు నీరు నిరంతరాయంగా అందేలా ప్రభుత్వం ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తుందని, అవసరమైన చోట నీటి విడుదలకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల కష్టాలను ప్రభుత్వానికి తెలిసిన విషయమేనని, అందుకే సాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రత్యేకంగా పంటలు చివరి దశకు చేరిన ప్రాంతాల్లో నీటి కొరత రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సన్న బియ్యం పంపిణీతో పాటు నీటి సరఫరా, వ్యవసాయానికి సాగునీటి అందుబాటు, ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి. ప్రజలకు తాగునీరు సరఫరా నిరంతరంగా ఉండేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సాగునీటి కోసం చేపడుతున్న ప్రణాళికలు రైతులకు ఉపశమనం కలిగిస్తాయా? అన్నది మరికొన్ని రోజులలో తెలుస్తుంది. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతవరకు అమలవుతుందో, ప్రజల మన్ననలను పొందుతుందో వేచిచూడాలి.

## మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం

హైదరాబాద్ : **నివాస్ న్యూస్ ప్రతినిధి** తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. దాదాపు నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిందన్న సమాచారంతో సరిహద్దులో నిఘా పెట్టి తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. తాజాగా నల్గొండ జిల్లాలో కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ శివారులోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి కోళ్ల ఫామ్‌లో సుమారు రెండు లక్షల కోళ్లను చంపి వాటిని నాలుగు అడుగుల లోతు గుంత తీసి జెసిబి సహాయంతో పూడ్చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కోళ్ల పామ్‌లలో పరీక్షలు నిర్వహించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీనివాసగిరి(గుట్ట)పై ఉచిత వైద్య శిబిరం







**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ**

25-3-2025 మంగళవారం ఉదయం 9 గంటల నుండి పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి(గుట్ట) పై వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం పురస్కరించుకొని శ్రీనివాసగిరి భక్త సమాజ మండలి కోరిక మేరకు వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఈ వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారి శ్రీ సిహెచ్ సంపత్ కుమార్ విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు కావున సభ్యులందరూ సకాలంలో హాజరై ఉచిత వైద్య శిబిరంలో సేవలు అందించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తదుపరి అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నాము అని పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాసరావు కోరారు.

# పాల్వంచ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: ఈ నెల 27 వ తారీఖున సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా 23.03.2025 ఆదివారం నాడు పాల్వంచ లోని 30 మంది కి పైగా యాచకులకు బిర్యాని ప్యాకెట్లు అందించడం జరిగిందని పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం తెలియజేశారు. 24.03.2025 న పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో సోమవారం నాడు పాల్వంచ లక్ష్మి దేవి పల్లి సాయి బాబా గుడి నందు ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ రామ్ చరణ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్,ఇర్ఫాన్ సందీప్,సారయ్య, హరీష్,శ్యామ్, రుత్విక్,నాగరాజు రవి.భాష,సౌదు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులు మానుకొని ఆశలకు ప్రభుత్వం కనీస వేతనం 18000 అమలు చేయాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం అరెస్టులు మానుకొని ఆశలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చెసారు. ఈరోజు చలో కోటి కమిషనరేట్ ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను మానూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి ఎక్కడ అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు . 24 గంటల పాటు ఆశా కార్యకర్తలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అనేక ఒత్తిడిలకు పని భారానికి గురవుతున్నారని కనీస వేతనం అందకా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగడం లేదు కనీస అవసరాలను తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి విద్యా, మంచి వైద్యం ఆశా కార్యకర్తలు అందుకోలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు ఆషా లకు హామీలు రాతపూర్వకంగా ఇచ్చినప్పటికిని వాటిని నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఆషా కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేదాకా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు మాగనూరు మండలం పోలీస్ స్టేషన్లో ఆశా కార్యకర్తలు అనంతమ్మ అంజమ్మ సరిత ఆశమ్మ లను అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహరించి దరఖాస్తులు స్వీకరించాలి జిల్లా కలెక్టరు





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (99) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేసినందుకు వ్యతిరేకంగా మరియు క్రిమిలేయర్ బిల్లును కూడా చట్టం చేయాలని మాలమహానాడు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమళ్ళ.రాములు గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నాలుగు అంశాలపై నిరసన కార్యక్రమం నిర్వహించి తదనంతరం క్రింది నాలుగు డిమాండ్లతో జిల్లా కలెక్టర్ గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది . 1. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేసినందుకు వ్యతిరేకంగా. 2. ఏకసభ్య కమిషన్ చెప్పినట్టు క్రిమిలేయర్ విధానాన్ని కూడా చట్టం చేయాలి. 3. కొత్తగూడెం నియోజకవర్గం లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని వచ్చే నెల మహనీయుల జయంతులు ఉన్న కారణంగా ఆ భవనాన్ని మనుగడ లోకి తీసుకువచ్చి మరమ్మతులు మరియు పెయింటింగ్ వేయించాలని. 4. ఇళ్ల స్థలాల కొరకు కొత్తగూడెంలో నీ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విలేకరుల న్యాయమైన సమస్యపై పరిష్కారం చూపించాలి. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలో పర్యటించిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణతో పాటు క్రిమినర్ విధానాన్ని కూడా చేయాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎస్సీ వర్గీకరణ చేసి క్రిమిలేయర్ విధానాన్ని ఎందుకు ఆపినట్టు ఆ లోగుట్టు ఏంటో తెలియజెప్పాలని ఎస్సీ వర్గీకరణ చేయడం వలన పేద మాల సామాజిక వర్గానికి నష్టం జరుగుతుందని పేదలు ఎట్లైనా పోనీ ధనిక వర్గానికి చెందినటువంటి మాల ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని క్రిమిలేయర్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో లోపాయికార ఒప్పందం ప్రకారం చట్టం చేయలేదని దీనికంతటికి కారణం మాల ఎమ్మెల్యేలు ఎంపీ లేనని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానన్నప్పుడు కనీసం రాజీనామాలు చేస్తామని బెదిరింపు కూడా బెదిరించలేని చాతగాని చవట దద్దమ్మలు మాల ఎమ్మెల్యేలు ఎంపీలు అని తీవ్రంగా విమర్శించారు. ఈ చేతగాని కొజ్జా మాల ఎంపీ, ఎమ్మెల్యేల తో మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కొట్లాడి ఎస్సీ వర్గీకరణ చేశారని గొప్పలు చెప్తూ ప్రభుత్వాలు పద్మశ్రీ అవార్డులు కూడా ఇచ్చాయి. అదే మందకృష్ణ మాదిగ గారికి సవాల్ విసురుతున్నాం చాతనైతే క్రిమిలేయర్ విధానాన్ని కూడా చట్టం చేయించి ఇవ్వాలని పోరాటం చేయాలి ఒకవేళ క్రిమిలేయర్ విధానం చట్టం అయితే గనక మందకృష్ణ మాదిగ కు భారతరత్న ఇచ్చేవరకు మాలలందరం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఆర్థిక బలం అధికార బలం ఉపయోగించి ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టులో కొట్లాడి ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశానని మురిసిపోతున్నాడు. మేము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులం మేము రోడ్లమీద పడి కొట్లాడం పిరికిపందల్లాగా అమరులం కాము మాకు ఆయన ఇచ్చిన రెండు ఆయుధాలు ఉన్నాయి ఒకటి పెన్ను, రెండవది ఓటు, పెన్ను పేపర్ ద్వారా సుప్రీంకోర్టులను ఆశ్రయిస్తాం . ఓటు ద్వారా వచ్చే ఎన్నికలలో మాలలకు వ్యతిరేకంగా పనిచేసిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించినారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు క్రిమిలేయర్ ని కూడా అమలు చేయాలి లేదంటే రెండిటిని విరమించాలి అని మాల ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని మనుగడలోనికి తీసుకురావాలని చెప్పి మరమ్మతులు పెయింటింగ్ చేయించాలని రెండు సంవత్సరాల నుండి చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని వచ్చే నెల మహనీయుల జయంతులు ఉన్న కారణంగా ఇప్పటికైనా చేయాలని డిమాండ్ చేసినారు. మరొక అంశం ఇళ్ల స్థలాల కొరకు కొత్తగూడెంలో విలేకరులు చేస్తున్న న్యాయపోరాటాన్ని త్వరితగతిన పరిష్కరించాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష కూర్చుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి.పాల్ రాజ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామళ్ల సత్యనారాయణ సీనియర్ నాయకులు నవతన్ జిల్లా అధ్యక్షులు కొప్పుల. రామారావు, సీనియర్ నాయకులు తుమ్మల. కిరణ్, రాయి. రాజా, చల్లా.పుల్లయ్య, ప్రభాకర్ రామారావు ,కొట్టే.అనిల్ కుమార్, గంధం. కల్పన, స్వర్ణలత, భాగ్య, లీల, దేవా, ప్రేమ్, పి.ఎన్.మూర్తి, ఈశ్వరయ్య, తాడి. శ్రీకాంత్, ప్రణీత్, గుణ, అభిషేక్, కార్తీక్, ధీరజ్, సంతోష్,సాయి, ప్రవీణ్, బాలకృష్ణ,వంశీకృష్ణ,పవన్ కళ్యాణ్,ప్రభాస్,వేణు, క్రాంతి తదితర మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళాయువజన విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# 5,258,68 కోట్లతో తిరుమల తిరుపతి వార్షిక బడ్జెట్



తిరుపతి నివాస్ న్యూస్ మార్చి 24 తిరుపతి టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు,అధ్యక్షతన టిటిడి ధర్మకర్తల మండల సమావేశం ఈరోజు జరిగింది,ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ బేటీలో సుమారుగా రూ. 5,258, 68,కోట్ల అంచనాలతో 2025- 26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టింది, టిటిడి వార్షిక బడ్జెట్ కు పాలక మండలి ఆమోదం తెలిపింది.. హుండీ ద్వారా రూ”1729 కోట్ల ఆదాయం లభిస్తుంద ని పాలకమండలి అంచనా వేసింది వడ్డీల ద్వారా 1,320 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. ప్రసాదం విక్రయాల ద్వారా 6 కోట్లు దర్శనా టిక్కెట్ల ద్వారా 310 కోట్లు ఆదాయం వస్తుందని వెల్లడించారు. సీఎంచంద్రబాబు తిరుమల కు వచ్చిన సందర్భంగా ఆయన ప్రకటించిన నిర్ణయాలకు కూడా ఈరోజు టిడిపి బోర్డుఆమోదముద్ర వేసింది,అన్ని రాష్ట్రాలలో శ్రీవారి ఆలయాలను నిర్మి స్తామని ప్రకటన చేశారు. ఈ నేప థ్యంలో దానికి సంబం ధించి ఓ ట్రస్ట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అంశంపై కూడా ప్రధానంగా చర్చించే అవకాశం ఉందని తెలుస్తుంది. అంతేకాదు శ్రీవారి కైంకర్యా లకు ముడి సరుకులు కొనుగోలు కోసం నిధులు విడుదల చేయనున్నారు. దీనికి తోడు ప్రైవేట్ బ్యాంకుల్లో ఉన్న టిటిడి డిపాజిట్లను వెనక్కు తీసుకొనిజాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలనే నిర్ణయంపై నిపుణుల కమిటీ సిఫారసులపై కూడాచర్చించనున్నారు. వేసవి నేపథ్యంలో కొండపై నీటి కొరత లేకుండా చర్య లకు ప్రణాళికల రచనపై చర్చించి . మరోవైపు తెలంగాణ ప్రజా నిధులు ఇచ్చే సిఫార్సు లేఖలపై ఈ భేటిలో పలు నిర్ణయాలు తీసుకున్నారు వేసవి సెలవులు రద్దీని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పనపై చర్చించారు.


# ప్రభాకర్‌రావును విచారిస్తేనే అసలు నిజాలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో ప్రధాన నిందితుడుగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొనబడ్డ ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావును విచారిస్తేనే అన్ని నిజాలు తేలుతాయని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అందుకోసం అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావును వీలైనంత త్వరగా తీసుకురావడానికి కేంద్ర హెూం శాఖపై ప్రభుత్వం సైతం ఒత్తిడి తీసుకు రావాలని వారు అబిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదై ఏడాది గడిచిపోయింది. ఈ కేసులో ఇప్పటి వరకూ పోలీసు అధికారులైన రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతిరావుతో పాటు ప్రణీత్‌రావులను జూబ్లీహిల్స్ ప్రత్యేక టీమ్ పోలీసులు అరెస్టు చేయడం, తర్వాత వారు బెయిల్‌పై విడుదల కావడం జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసు నమోదయ్యే సమయానికి ప్రభాకర్‌రావుతో పాటు మరో నిందితుడు ఐన్యూస్ సీఈఓ శ్రవణ్ రావులు అమెరికాకు వెళ్లిపోయారు. వారిని తీసుకురా వడానికి రెడ్‌కార్నర్ నోటీసు ద్వారా ఇంటర్‌పోల్ సహాయాన్ని కూడా రాష్ట్ర పోలీసులు కోరారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే ‘అమెరికాలో చికిత్స పొందుతున్నాను. నాకు ఈ కేసుతో సంబంధం లేదు. అవసరమైతే ఇక్కడి పోలీసు అధికారులకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాను. అనారోగ్య కారణాల వల్ల అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వండి’ అని కోరుతూ తాజాగా ప్రభాకర్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వాదనలను కోర్టు వాయిదా వేసింది.

# హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24**

హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికల్లో చెత్త చాటాలని అటు అధికార కాంగ్రెస్ పార్టీ చూస్తుండగా మరోసారి ఎమ్మెల్సీ పదవిని దక్కించు కోవాలని బిఆర్ఎస్ ప్రయ త్నిస్తుంది ఇక భాగ్యనగరం లో బోణి కొట్టాలని భారతీయ జనతా పార్టీ వ్యూహాలు రచిస్తుండగా పంతంగి పార్టీ మాత్రం తన మార్క్ చూపించాలని యోచిస్తుంది... రాష్ట్రంలో మరోసారి ఎన్నికల హడావుడి మొదలైంది, కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ను ఈరోజు విడుదల చేసింది.. మార్చి 28 న ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయనుంది ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఓట్ల లెక్కింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ ఎన్నికలు తెలంగాణ రాజకీయాలలో మరో సారి ఎన్నికల వాతావరణాన్ని తీసుకురానుంది. మే 1వ తేదీతో ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రభాకర్ పదవీ కాలం ముగి యనున్న నేపథ్యంలో.. ఈ స్థానానికి కొత్త ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇటీవల జరిగిన నల్గొండ-వరంగల్-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించగా.. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో కొమురయ్య విజయం సాధించారు. ఈ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కొత్త ఉత్సా హాన్ని తెచ్చింది. అంతేకాక.. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజయ్య గెలుపొందారు. ఆయన విజయం తెలంగాణలో బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. 2014, 2018 ఎన్నికలలో బీజేపీ తెలంగాణలో తన మార్కును చూపించింది. అయితే ప్రస్తుతం ఈ ఎమ్మెల్సీ స్థానం ఎవరికి దక్కబో తున్నదనేది ఆసక్తికంరగా మారింది.

# నారాయణఖేడ్ .ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విద్యా చరణ్ రెడ్డి



నివాస్ న్యూస్ నారాయణఖేడ్


నారాయణఖేడ్ మండలం నారాయణఖేడ్ ఎస్సైగా విద్యాచరన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఇక్కడ పనిచేసి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ కు,అక్కడి నుంచి సంగారెడ్డి విఆర్ కు మళ్లీ అక్కడి నుంచి నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ వచ్చి నా నేపథ్యంలో సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు స్వీకరించారు.

# ప్రయాణికుల ప్రాణాలు తీస్తున్న చిరువ్యాపారస్తులు అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపల్ మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపల్ పరిధిలో ఐకమ్ నుండి బండ్లగూడ మధ్యలో మెన్ రోడ్లో ఇరు పక్కల ఎలాంటి పర్మిషన్లు లేకుండా చిరు వ్యాపారులు చిన చిన్ని షెడ్లు వేసుకొని వ్యాపారం సాగిస్తున్న క్రమములో కొనడానికి వచ్చే వహణ దారులు వాహనాలను రోడ్ పైననే నిలపడం వలన పలుమార్లు ఆక్సిడెంట్లు జరిగాయి. అందువలన వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు.

# ప్రారంభమైన ఇంటర్ జవాబు పత్రాల కరెక్షన్స్ ఫలితాలు ఎప్పుడో తెలుసా!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 24

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు మార్చి 20 గురువారంతో ముగిసాయి. బుధవారం నుంచే ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ బోర్డు మూల్యాంకన కేంద్రాల్లో తొలిసారిగా ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ హాజరైన అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లలో ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ మూల్యాంకన విధుల్లో ప్రతి సెంటర్ లో 600 నుంచి 1200 మంది వరకు సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్ బోర్డు బిఐఈ యాప్ ను కూడా అందుబాటులోకి తెచ్చింది. వేలిముద్రలు లేదా ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా ఈ యాప్ లో హాజరు చేసుకోవచ్చు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తయిన తర్వాత మరో 10 రోజుల్లో మార్కులను ఎంటర్ చేసే ప్రక్రియను కూడా పూర్తి చేస్తారు. ఆ తర్వాత వెంటనే ఫలితాలను ప్రకటిస్తారు. ఈ విధంగా చూసుకుంటే ఏప్రిల్ మూడో వారంలో ఫలితాలు వెలువడే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు యాంకర్ శ్యామల



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 24

బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ కేసులో వైసీపీ అధికార ప్రతి నిధి, యాంకర్ శ్యామల పోలీసుల ఎదుట విచార ణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో పోలీసులు శ్యామ లను విచారిస్తున్నారు. ఇదిలాఉంటే.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని కోరుతూ ఇటీవల తెలంగాణ హై కోర్టులో శ్యామల పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమెను అరె స్టు చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. విచారణకు సహకరించా లని శ్యామలకు కోర్టు సూచించింది. దీంతో ఆమె పంజాగుట్ట పోలీసుల ఎదుట ఈరోజు విచారణకు హాజరయ్యారు.

# యుద్ధం చివరి అంచున మావోయిస్టులు??



ములుగు జిల్లా నివాస్ న్యూస్ మార్చి24

భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు చివరి శ్వాస తీసుకుంటున్నది. నక్సలైట్ విముక్త భారత్ కోసం సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో 14 మంది మావోయిస్టుల ను నేల కూల్చారు' చత్తీస్ గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తక్షణ స్పందన ఇది. 'పార్టీ తుపా కీని ఆదేశిస్తుంది కానీ పార్టీ ని తుపాకీ ఆదేశించకూడద న్నారు. అత్యంత క్లిష్టమైన సవాళ్ల లో ఒకటి విప్లవం దానికి బలమైన సైనిక మద్దతును కూడగట్టడం. బలప్రయో గాన్ని ఆశ్రయించకుండా రాజకీయ అధికారాన్ని సాధించలేం. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుంది. విప్లవం ఒక వర్గం మరొక వర్గాన్ని పడగొట్టే హింసాత్మక చర్య.విప్లవ యుద్ధం అనేది ప్రజల యు ద్ధం. ప్రజలను సమీకరించ డం ద్వారా, వారిపై ఆధార పడటం ద్వారా మాత్రమే దీనిని సాధించవచ్చు. పోరాటానికి చెందిన అత్యున్నత రూపం యుద్ధం" అన్నది మావో సూత్రీకరణ. అయితే ఈ దేశంలో మావోయిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలను తుపాకీ శాసిస్తోందా? అనే సందేహాలున్నవి. 'రాజ్యం' బలప్రయోగంతో అణచివే స్తుంటే, వందలాది అమా యకులను, పార్టీ సానుభూ తిపరులను కాల్చి చంపు తుంటే తమకు కూడా సైనిక సంపత్తి' అవసరమేనన్నది మావోయిస్టుల వాదన. భారతదేశం సహా మరికొన్ని దేశాల్లో జరుగుతున్న ఇతర ఆధునిక విప్లవాలతో మావోయిస్టుల ఆలోచన లను పోల్చవచ్చునా అనే ప్రశ్న తలెత్తుతుంది. భారత సైన్యం పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకో కతప్పడం లేదు. ఇండియా లో మావోయిస్టు పార్టీ 'నూతన ప్రజాస్వామిక విప్లవ' లక్ష్యాన్ని చేరుకో గలదా? అందుకు తగిన వాతావరణం ఉందా? అని చాలా కాలంగా ఈ ప్రశ్నలు న్నవి.సాయుధ పోరాటమే శరణ్యమా? మరో మార్గం లేదా? అని కొందరు మేధావులు అంటున్నారు. నిజంగానే ఈ ప్రశ్న తాజా పరిస్థితుల్లో మావోయిస్టుల కు ఒక ఛాలెంజ్.విప్లవ యుద్ధం'లో ఏ పద్ధతులు అనుసరించాలన్నది విప్లవ పార్టీ ఎత్తుగడలకు, వ్యూహా లకు సంబంధించినది. ఇది మార్క్సిస్టు ప్రాథమిక సూత్రం. ఈ సూత్రాన్ని మావోయిస్టు పార్టీ పాటిం చడం లేదన్న విమర్శలు విప్లవాభి మానులనుంచి వస్తున్నవి. కార్ల్ మార్క్ కాలంలో కానీ, మావో కాలం లో కానీ ప్రభుత్వాలు ఇంత శక్తిమంతంగా లెవు విప్లవ ఉద్యమాన్ని కూల్చే దిశగా కేంద్ర ప్రభుత్వం బలమైన చర్యలు చేపట్టింది, గడ్చిరోలి పోలీసులు మారుమూల ప్రాంతాల్లోని వేలాదిమంది వెనుకబడిన గిరిజనులకు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు కుల ధృవీకరణ పత్రాలు అందిస్తున్నారు. ఈ సంవత్సరంలో 700 మంది మావోయిస్టులు లొంగిపో యారు. దండకారణ్యంలో మావోయిస్టులు పుంజుకుంటారా? లేక అంతరించిపోతారా? అన్నది వేచి చూడాలి మరి.

# తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు

## ఇప్పటికైతే గడువు పెంచే యోచన లేదన్న మంత్రి




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 24

ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన కనిపిస్తోందన్న మంత్రి భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని వెల్లడి ఎల్ఆర్ఎస్ పై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతానికి ఎల్ఆర్ఎస్ గడువు పెంచే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. ఆశించిన స్థాయిలో స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. అక్రమ లేఅవుట్లను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరూ ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. భూముల రిజిస్ట్రేషన్ కు సర్వే మ్యాప్ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. భూమికి మ్యాప్ లేని వారికి కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని తెలిపారు. భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని స్పష్టం చేశారు. దాదాపు వెయ్యి మంది సర్వేయర్లను నియమిస్తామని మంత్రి వెల్లడించారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం జన్మదిన వేడుకలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు ఆదివారం భువనగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి సెల్ కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, నాయకులు కొండాపురం గణేష్, బట్టు సందీప్, ఎండి అసాద్, జలీల్ చిల్డ్రన్ హెూమ్ నిర్వాహకులు వల్లూరి జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ ను సమస్యలు పరిష్కరించాలని కోరిన పల్లా కార్తీక్,బలిరెడ్డి సత్యనారాయణ

గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 24

స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి అంకితభావంతో విస్తృతమైన రీతిలో విశేషవంతమైన కృషిని చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలన్నదే ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందడుగు వేయడం జరుగుతుందని విశాఖ జిల్లా కలెక్టర్ ఏంఎన్ హరీంద్ర ప్రసాద్ విపులంగా విశదీకరించారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)పరిధిలో ఉన్న పలు సమస్యలను అగనంపూడి అభివృద్ధి కమిటీ(ఏడీసీ)ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ,యువజన నాయకులు పల్లా కార్తీక్ లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన"స్పందన"కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా ప్రథమ పరిపాలన అధికారి(కలెక్టర్)ఎంఎన్ హరేంధ్ర ప్రసాద్ కు వినతిపత్రాన్ని అందజేశారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ తో యూత్ నాయకులు పల్లా కార్తీక్,ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి నుంచి గాజువాక వరకు రోడ్డు విస్తరణ చేయాలని,ఇచ్చట నెలకొన్న పలు పరిశ్రమల వల్ల కార్మికులు వారి కుటుంబ సభ్యులు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్డు రద్దీగా ఉండటం..అదే రహదారిలో భారీ వాహనాలు సైతం తిరగడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఈ ప్రమాదాల్లో కొన్ని కొన్ని సందర్భాల్లో మరణాలు కూడా సంభవిస్తున్నాయని,అంతేకాకుండా నగరం నుంచి పరవాడలో ఉన్న ఫార్మా సిటీ,అచ్యుతాపురంలో ఉన్న బ్రాండెక్స్ కంపెనీలకు రోజుకి రెండు వందల యాభై పైచిలుకు ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్సులు అమితమైన వేగంతో తిరుగుతున్నాయని, అందువల్ల ఫార్మా కంపెనీలకు చెందిన బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపడం వల్ల కూడా పలు ప్రమాదాలు జరుగుచున్నవని,కావున ఫార్మా సిటీలో విధులను నిర్వర్తిస్తున్న కార్మికులు బస్సులు ఎక్కడానికి వారికి ప్రత్యేకమైన బస్టాపును ఏర్పాటు చేయాలని,అంతేకాకుండా అగనంపూడి వద్దనున్న టాటా హెూలీ బాబా కేన్సర్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ /హాస్పిటల్లో స్థానికులకు కూడా ఉపాధి కల్పిస్తామని యాజమాన్యం నమ్మబల



కడంతో,రైతుల నుంచి ఎనభై ఎకరాలు స్థలాలను కారు చౌకగా కొని ప్రభుత్వం కేటాయించిందని,కానీ ఆసుపత్రి యాజమాన్యం మాత్రం ఏవైనా ఉద్యోగాలు ఉంటే ఆన్ లైన్ ద్వారా అభ్యార్థులను ఎంపిక చేసుకుని,అలా ఎంపికైన అభ్యర్థులకు ముంబైలో ఇంటర్వ్యూలను నిర్వహించి..ఎంపికైన వారికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని,ఇందులో అత్యధిక శాతం ఉత్తర భారతదేశానికి చెందిన వారేనని,వారికి అవసరమైన ఉద్యోగాలకు స్థానికుల్లో తగిన అర్హతలు ఉన్నప్పటికీ కూడా..ఎవరినీ ఉద్యోగాల్లోకి తీసుకోవడం లేదని,కావున విశాఖపట్నం జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులకు..స్థానికులకు ఇంటర్వ్యూలను జరిపిన తర్వాత ఉ ద్యోగాలను భర్తీ చేయాలని,గత ఐదు సంవత్సరాల పాటు వైయస్సార్సీపీ ప్రభుత్వంలో కార్మికులను విస్మరించడం జరిగిందని,అలాగే ప్రతీ పరిశ్రమ, పెద్ద పెద్ద హాస్పిటల్లో మేడే ఉత్సవాలను ప్రతీ సంవత్సరం ఘనంగా నిర్వహించాలనీ,అలా నిర్వహించిన మేడే ఉత్సవాల్లో విశిష్ట సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందించిన కార్మికులకు"శ్రమశక్తి"అవార్డులను అందజేయాలని,అంతేకాకుండా వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులను ప్రోత్సహించుటకు క్రీడల పోటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ కి విపులంగా విశదీకరించారు,దీనిపై తక్షణమే సానుకూలంగా స్పందించిన కలెక్టర్,మీరు తెలియపర్చిన విషయాలపై తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

# ఉద్యోగ విరమణ పొందిన వారి శేషాజీవితం ఆనందంగా ఆరోగ్యంగా పయనించాలి

## ఐ ఎన్ టి యు సి మంత్రి రాజశేఖర్

గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 24

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రాష్ట్రీయ నిగమ్ లిమిటెడ్ (ఆర్ ఐ ఎన్ ల్ ) కర్మాగారం నందు స్వచ్ఛంద పదవి విరమణ చేసిన ఉద్యోగులను విశాఖ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి రథసారధి మంత్రి రాజశేఖర్ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. సుమారు 30 సంవత్సరాల పైబడి కర్మాగారం అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి శక్తి వంచన లేకుండా తోటి కార్మికులతోను అధికారులతోనూ మమేకమై వృత్తిలో అంకిత భావంతో తోటి కార్మికుల అభిమానాన్ని చురగొన్న కార్మికులు కర్మాకార అభివృద్ధికి పాటుపడిన ఉద్యోగులకు బొకే అందజేసి దుస్సాలువాతో సన్మానించి అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మార్చి నెలలో పదవి విరమణ చేసిన వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సన్మాన సభకు హాజరై వారిని కూడా దుస్సాలువతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సభను ఉద్దేశించి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ వాలంటరీ రిటైర్మెంట్, ఉద్యోగి విరమణ చేసినటువంటి ఉ ద్యోగులు శేష జీవితం ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని భగవంతుని వేడుకుంటున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు.



సన్మాన సభలో వారితోపాటు ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



నివాస్ న్యూస్ ప్రతినిధి భువనగిరి : కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావి లలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటిఐ లో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కృషి ఉందన్నారు. కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సంస్థలలో మరియు దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు.

# ఎస్ ఎల్ బి సీ సహాయక చర్యలు రేవంత్ కీలక ఆదేశాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ 24

సహాయక చర్యల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ ను నియమించాలన్న రేవంత్ సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని ఆదేశం నిపుణుల సలహాలతో ముందుకు వెళ్లాలని సూచన ఎస్ఎల్బీసీ టన్నెల్ లో సహాయక చర్యలు చేపట్టి నెల రోజులు దాటినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. సహాయక చర్యలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని చెప్పారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచిఅవసరమైన అనుమతులను త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళి కాబద్ధంగా సహాయక చర్యలను నిపుణుల సలహాలతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.


# హైదరాబాద్‌లో పట్టపగలు నడిరోడ్డుపై లాయర్ దారుణ హత్య



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 24

సంతోష్ నగర్ న్యూ మారుతి నగర్ కాలనీలో లాయర్ ఇజ్రాయిల్‌ను కత్తితో పొడిచి దాడి చేసిన ఎలక్ట్రీషియన్ దస్తగిరి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయిల్ మృతి లాయర్ ఇజ్రాయిల్‌కు చెందిన ఇంట్లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న దస్తగిరి నిందితుడు దస్తగిరి వేధింపులకు గురి చేస్తున్నాడని లాయర్ ఇజ్రాయిల్‌ను ఆశ్రయించిన మహిళ మహిళ తరపున దస్తగిరిపై ఫిర్యాదు చేసిన లాయర్ ఇజ్రాయిల్ తనపై ఫిర్యాదు చేస్తారా అంటూ లాయర్ ఇజ్రాయిల్ కత్తితో దాడి చేసిన దస్తగిరి.

# తొర్రూరుయాక్సిడెంట్. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి.



సూర్యాపేట నివాస్ న్యూస్ మార్చి 24

సూర్యాపేట (డి) బీబీగూడెం శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొర్రూరు మండలానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఆత్మకూరు(ఎస్) మండలం కోటపహాడ్లో శుభకార్యానికి కంటాయపాలెంకు చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రిషిత(8) వెళ్లారు. తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా బస్సు ఢీకొనడంతో ముగ్గురు అక్కడి కక్కడే మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

# అశ్వారావుపేటలో భగత్ సింగ్ వర్ధంతి

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లో సీపీఐ(ఎం) ఆద్వర్యంలో ఆదివారం భగత్ సింగ్,రాజగురు,సుఖ దేవ్ ల వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య,మండల కార్యదర్శి సోడెం ప్రసాద్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ముళ్ళగిరి గంగరాజు,మడిపల్లి వెంకటేశ్వరరావు, పోకల నాగేంద్ర బండి ఏసు వాడపల్లి రమేష్ అబ్బులు రావు లు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది. ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని బీఆర్ఎస్ విమర్శించింది.దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ ను ఆదేశించాలని కోరింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22లోగా స్పందించాలని ఆదేశిస్తూ విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. అయితే, గడువు ముగిసినా తెలంగాణ స్పీకర్ స్పందించకపోవడంతో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసింది.


# రెస్క్యూ ఆపరేషన్ పురోగతిపై నేడు సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగే సమీక్షకు ఎన్డీఆర్ ఎఫ్, ఆర్మీ అధికారులు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్‌జీఆర్ఐ, సింగరేణితో పాటు పలు శాఖల అధికారులు హాజరు కానున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సరిగ్గా నెల క్రితం ప్రమాదం జరిగి.. 8 మంది చిక్కుకు పోయారు. అప్పటి నుంచి సహాయక చర్యలు నిరం తరం కొనసాగుతున్నాయి.. కేవలం, గురుప్రీత్‌సింగ్ పంజాబ్,మృతదేహాన్ని మాత్రమే రెస్క్యూ టీమ్స్ గుర్తించాయి. కాగా, ఇప్పటి వరకు మరో ఏడుగురి మృతదేహాలు మాత్రం లభ్యం కాలేదు. అయితే, నేటి సమీక్షలో సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసేందుకు సీఎం రేవంత్ దిశానిర్దేశనం చేసే అవకాశం ఉంది. మరోవైపు సహాయక చర్యల కోసం రూ.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అయితే, ఎస్ఎల్ బీసీ టన్నెల్‌లో ప్రతికూల పరిస్థితుల కారణంగా సహాయక చర్యలకు విఘాతం కలుగుతుండ టంతోపాటు..టన్నెల్ చివరి 50 మీటర్లను అత్యంత ప్రమాదకరమైన జోన్ గా ప్రకటించి కంచె ఏర్పాటు చేశారు. ఇక, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టలేమని సిబ్బంది తేల్చి చెప్పాయి. కాగా, టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్ ఎపిసోడ్ పై ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది.

# అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నిరసన



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24

రెండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత రాష్ట్ర సమితి శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నల్లబ్యాడ్జీలతో అసెంబ్లీ సమావేశాలకు హాజరై నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా మాట తప్పిందని సభలో నినాదాలు చేశారు. “రుణమాఫీ బూటకం, కాంగ్రెస్ నాటకం!” “రెండు లక్షల రుణమాఫీ అరకొర, కాంగ్రెస్ కొరకొర!” “రెండు లక్షల రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ డౌన్ డౌన్!” అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్దపెట్టున నినదించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు న్యాయం చేయాలని, రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వీరాస్వామికి పరామర్శ

నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు,నందిపాడు మాజీ సర్పంచ్ ఊకే వీరాస్వామిని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుల్లయ్య ఆదివారం పరామర్శించారు. వీరాస్వామి గత కొన్నేళ్ళుగా మూత్రపిండ సంబంధ వ్యాధితో చికిత్స పొందుతూ నందిపాడు లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన పుల్లయ్య నందిపాడు వెళ్ళి ఆయన ప్రస్తుత ఆరోగ్యం పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు.

# భవిష్యత్ భారతానికి బలమైన నాయకత్వం కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ పై ఆశలు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరింత ఉన్నత స్థాయిలో జాతీయ పదవులు పొందాలని, అలాగే మంత్రి, ఎంపీ ఈటెల రాజేందర్ మరిన్ని ఉన్నత పదవుల్లో ప్రజాసేవ చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాస రెడ్డి, ఆకాంక్ష వ్యక్తం చేశారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24

కిషన్ రెడ్డి అన్న కావ్య దంపతులు, ఈటెల రాజేందర్ అన్న, జమునా రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని, రాష్ట్రం మరియు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కృషి చేయాలని కోరారు. దేశ ప్రజలకు అంకితభావంతో పనిచేసే నేతలకు మరిన్ని పదవులు లభించాలని, వారి నాయకత్వం ప్రజలకు మరింత ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు.

# ప్రారంభోత్సవానికని పిలిచి వ్యభిచారం చేయాలని ఒత్తిడి హైదరాబాద్‌లో బాలీవుడ్ నటిపై దాడికాపాడిన పోలీసులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24



నటికి ఫోన్ చేసి షాప్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించిన స్నేహితురాలు 18న హైదరాబాద్‌కు చేరుకుని మాసబ్‌ట్యాంక్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో బస చేసిన నటి ఇద్దరు మహిళలు వచ్చి తమతోపాటు వ్యభిచారం చేయాలని ఒత్తిడి ఆ తర్వాత ముగ్గురు వ్యక్తులు తమతో గడపాలని డిమాండ గదిలో బంధించిన నటిని విడిపించిన పోలీసులు హైదరాబాద్‌లో బాలీవుడ్ నటిపై దాడి జరిగింది. షాప్ ప్రారంభోత్సవం కోసమని పిలిచి వ్యభిచారం చేయాలని బలవంతం చేయడంతో సదరు నటి నిరాకరించింది. దీంతో నిందితులు దాడికి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ముంబైలో ఉంటున్న బాలీవుడ్/టీవీ నటికి ఈ నెల 17న హైదరాబాద్‌కు చెందిన స్నేహితురాలు ఫోన్ చేసింది. ఇక్కడ ఓ షాప్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించింది. విమాన చార్జీలు, పారితోషికం ఇస్తారని చెప్పింది. దీంతో ఆమె ఈ నెల 18న హైదరాబాద్ చేరుకుంది. మాసబ్‌ట్యాంక్ శ్యామ్‌నగర్ కాలనీలోని అపార్ట్‌మెంట్‌లో ఆమెకు బస ఏర్పాటు చేశారు. అక్కడామెకు ఓ వృద్ధురాలు అవసరమైన వసతులు ఏర్పాటు చేసింది. ఈ నెల 21న రాత్రి 9 గంటలకు ఇద్దరు మహిళలు అపార్ట్‌మెంట్‌కు వచ్చి తమతో కలిసి వ్యభిచారం చేయాలని నటిపై ఒత్తిడి తెచ్చారు. అదే రోజు రాత్రి 11 గంటలకు ముగ్గురు పురుషులు నటి ఉన్న గదిలోకి ప్రవేశించి తమతో గడపాలని ఒత్తిడి చేశారు. అందుకామె నిరాకరించడంతో దాడి చేశారు. దీంతో ఆమె గట్టిగా అరిచి పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పగానే వారు అక్కడి నుంచి పారిపోయారు. ఆ వెంటనే ఇద్దరు మహిళలు, వృద్ధురాలు నటిని గదిలో బంధించి రూ. 50 వేల నగదుతో అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో బాధిత నటి వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని విడిపించారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం

## రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌షాపుల ద్వారా పేదలకు పంపిణీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 24



హైదరాబాద్‌రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఏప్రిల్ నెల కోటా కింద అదే నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. అయితే ఉగాది సందర్భంగా ఈ నెల 30న పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గం హుజూర్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలుత సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో ప్రారంభించాలని భావించినప్పటికీ, తర్వాత హుజూర్‌నగర్‌ను ఖరారు చేసినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాగా బియ్యం పంపిణీకి పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ గోడౌన్ (స్టేజ్-1 స్టాక్ పాయింట్)ల నుంచి మండల స్థాయి స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్లకు సన్న బియ్యం తరలించే ఏర్పాట్లు ఇప్పటికే మొదలయ్యాయి. వాటిని రేషన్ దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డులు కలిగిన వారికి ఒక్కో యూనిట్‌కు (ఒక్కరికి) 6 కిలోల చొప్పున పంపిణీ చేస్తారు.

ఏటా 24 ఎల్ఎంటీల బియ్యం అవసరం

రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ పరిధిలోని రేషన్ దుకాణాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటివరకు దొడ్డు బియ్యమే అందుతు న్నాయి. రాష్ట్రంలో 90 లక్షల వరకు ఆహార భద్రతా కార్డులు ఉండగా, ఇందులో జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్రం ఇచ్చిన కార్డులు (ఐఎఫ్ఎస్‌సీ) 54.48 లక్షలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జారీ అయిన కార్డులు 35.66 లక్షలు ఉన్నాయి. ఇవి కాకుండా అంత్యోదయ అన్న యోజన కింద 5.62 లక్షల కార్డులు ఉండగా, అన్నపూర్ణ పథకం కింద 5,211 కార్డులు ఉన్నాయి.

మొత్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 90.14 లక్షల కార్డుల్లోని 2.83 కోట్ల యూనిట్లకు (మందికి) ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. తాజాగా ఏప్రిల్ 1 నుంచి 90.14 లక్షల కార్డులకు సన్న బియ్యాన్ని సరఫరా చేయనున్నారు. వీటికి తోడు ఇప్పటికే అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన పథకం, హాస్టళ్లు, విద్యా సంస్థలకు కేటాయిస్తున్న బియ్యం కూడా కలిపి నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) చొప్పున సన్నబియ్యం అవసరం ఉంది. అంటే సంవత్సరానికి 24 ఎల్ఎంటీలు అవసరమన్నమాట.

వానాకాలం సీఎంఆర్ సిద్ధం

వానాకాలంలో సేకరించిన సుమారు 55 ఎల్ఎంటీల ధాన్యంలో 24 ఎల్ఎంటీల మేర సన్న ధాన్యం ఉంది. ఈ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లులకు పంపిన ప్రభుత్వం గత నవంబర్ నెలాఖరు నుంచే సన్న బియ్యాన్ని సేకరించే పనిలో ఉంది. తొలుత జనవరి (సంక్రాంతి) నుంచే సన్న బియ్యం ఇవ్వాలని భావించినప్పటికీ, కొత్తగా వచ్చిన బియ్యాన్ని పంపిణీ చేస్తే అన్నం ముద్దగా అవడం, అడుగంటడం వంటి పరిణామాలు ఉంటాయనే భావనతో రెండు మూడు నెలలు మాగపెట్టాలని ప్రభుత్వం భావించింది.

ఈ మేరకు మిల్లింగ్ అయిన బియ్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్‌లలో భద్రపరుస్తూ కొత్త బియ్యం పాతబడేలా చూశారు. ఈ నేపథ్యంలో జనవరి వరకు మిల్లింగ్ చేసి సేకరించిన సుమారు 5 ఎల్ఎంటీల బియ్యాన్ని ఉగాది నుంచి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఏప్రిల్ కోటా కింద సన్న బియ్యం మాత్రమే ఇవ్వాలని పేర్కొంటూ మంత్రి ఉత్తమ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

బియ్యం అక్రమ దందాకు కళ్లెం

రేషన్ షాపుల ద్వారా ఇప్పటివరకు అందుకుంటున్న దొడ్డు బియ్యంలో 60 నుంచి 70 శాతం వరకు దుర్వినియోగం అవుతున్నట్లు పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం గుర్తించింది. దొడ్డు బియ్యాన్ని ఉచితంగా తీసుకుంటూ రూ.10కి కిలో చొప్పున రేషన్‌షాపుల్లోనే విక్రయించే పద్ధతి దాదాపుగా అన్ని జిల్లాల్లో ఉంది.

ఇక ఇంటికి తీసుకెళ్లినా వంటకు వినియోగించకుండా దళారులకు కిలో రూ.10 నుంచి రూ.13 చొప్పున విక్రయించడం, దాన్ని దళారులు రాష్ట్రాలు దాటించడమో లేక రీసైక్లింగ్ కోసం రైస్ మిల్లులకు విక్రయించడమో చేయడం పరిపాటిగా మారింది. అయితే పేదలకు సన్న బియ్యం ఇవ్వడం ద్వారా దీనికి చెక్ పెట్టవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టింది.

# వారధి ట్రస్ట్ ద్వారా డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వితరణతో లబ్ధిదారులకు కళ్ళజోళ్ల పంపిణీ






జంగారెడ్డిగూడెం/మార్చి 24, నివాస్ న్యూస్ ప్రతినిధి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం నాలుగో వార్డ్ ఇందిరానగర్ కాలనీలో కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దివ్యసన్నిధిలో సోమవారం ఉదయం వందమంది లబ్ధిదారులకు వారధి ట్రస్ట్ వ్యవస్థాపకుడు, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణకర్త మరియు నాలుగో వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ ఆధ్వర్యంలో డాక్టర్ కాకర్ల రామచంద్ర బాబు వితరణతో అందజేసిన 30 వేల రూపాయలు విలువగల కళ్ళజోళ్లను పంపిణీ చేశారు వలవల తాతాజీ మాట్లాడుతూ ఫిబ్రవరి 9 న జరిగిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి అష్టమ వార్షికోత్సవంలో భాగంగా వారధి ట్రస్ట్, రాజమండ్రికి చెందిన గౌతమి నేత్రాలయ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో పరీక్షలు చేపట్టిన నేత్రవైద్య నిపుణులు సూచించిన వందమంది లబ్ధిదారులకు తమ చిన్ననాటి మిత్రుడు జంగారెడ్డిగూడెం సుశీల హాస్పిటల్ అధినేత డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వ్యక్తిగత వితరణతో కళ్ళజోళ్ళు ఉచిత పంపిణీ నిమిత్తం అందజేశారని వాటిని ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేశామని ప్రతి సంవత్సరం ఇదే రీతిలోడాక్టర్ కాకర్ల ఇస్తున్న సహకారంకు వారధి టెస్ట్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్న సామాజికవేత్త కేఎల్ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ వారధి ట్రస్ట్ నిస్వార్ధ, పారదర్శక సేవా నిరతి దాతల హృదయాలను తాకిందని, వలవల తాతాజీ తోటి తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ సేవాసహకారం అందిస్తున్న డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు స్నేహవారధిగా నిలిచారని అన్నారు అనంతరం లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వలవల మేరీ సుశీలా, మద్దిపాటి శ్రీను,గుర్రం వీరబాబు,పెదవేగి రాంబాబు,బసవరాజు వేణు తీయాల ప్రసన్నదివాస్ సింగ్, కాసగాని రామారావు,తియ్యాల ప్రసాదుతో పాటు వారధి ట్రస్ట్ సభ్యులు,శ్రీఅభయాంజనేయ స్వామి వారిఆలయ కమిటీ పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములు కాపాడండి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి తువ్వర ప్రవీణ్ కుమార్




కొడవలూరు గ్రామ రెవిన్యూ పరిధిలో విలువైన ప్రభుత్వ భూమి - ఆక్రమణ

సర్వే నెం. 411-2సి, 411/2-1ఎ1, 411/2ఎ, 411/2-1ఎ2, 411/2-1బి

ఎల్.పి.నెం.49,133

ఆక్రమణ:- వై.ఎస్.ఆర్.సి.పి.నేత పోశంరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి, నార్తురాజుపాళెం బిట్-1, ఎమ్.పి.టి.సి. అనిల్‌కుమార్ రెడ్డి

మొత్తం విస్తీర్ణం : 3.37 సెంట్లు

ప్రస్తుతం ప్రభుత్వ అధీనంలో వున్నది.

ప్రస్తుతం భూమి విలువ: 1 కోటి యాభై లక్షలు.

ప్రదేశం: శ్రీ వేంకటేశ్వర కాలేజి దగ్గర

కొడవలూరు.నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం కొడవలూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ఉన్న తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చి రాజుపాలెం గ్రామంలో ఉన్న కొడవలూరు మండలం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 380ఏ/ 380/ బి ప్రభుత్వ భూమిపై 2013 నుంచి స్టేటస్ కొనసాగుతూ ఉన్నది, దయచేసి విలువైన ప్రభుత్వ భూమి 5 ఎకరాల 15 సెంట్లు స్టే ఆర్డర్ ప్రభుత్వ హైకోర్టు జి పి తో మాట్లాడి వికెట్ చేపించాల్సిందిగా కోరుచున్నాను. ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 411 ఏ 1,ఏ2 ఎకరాల 37 సెంట్లు ప్రభుత్వ భూమి నిషేధిత జాబితాలో చేర్చవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు, దాంట్లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయవలసిందిగా మండల తహసీల్దార్ ని కోరడం జరిగింది.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే కావ్య



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామంలో జరిగిన వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికారు. రాముల వారి గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# శాంభవి సహిత స్వయంభూ లింగేశ్వర స్వామికి పూజలు




విడవలూరు.నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అన్నా రెడ్డిపాలెం ఎల గాలమ్మ గుంట మధ్య ఉన్న శ్రీ శాంభవి సమేత స్వయంభూ లింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించినారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం పూల అలంకరణతో స్వామి వారికి అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరణ అలంకరించడంలో భక్తులకు దర్శనం దర్శించుకుని వాళ్ళ మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తుల కు అన్నదానం చేసినారు ఈ కార్యక్రమంలో అన్నా రెడ్డిపాలెం చెందిన విడవలూరు శ్రీనివాసులు - సంపూర్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి వ్యాధి పై అవగాహన ర్యాలీ.




నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 24 :అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం నిర్వహించి ,టీబీ వ్యాధి పై అవగాహన కల్పించారు. రెండు వారాల మించి దగ్గు, జ్వరం, కళ్ళే లో రక్తం పడటం, బరువు తగ్గడం, రాత్రి పూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చి పరీక్ష చేయించుకోవాలని విజ్ఞప్తి చేసారు.వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం నెలకు 500 రూపాయిలు 6 నెలలు ఆర్థిక సహాయం చేస్తుందని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.విజయ్, సూపర్వైజర్ ఎం రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ బాబు,ఏఎన్ఎంలు, ఎమ్.ఎల్.హెచ్.పీ లు, ఆశా వర్కర్స్ ,పీహెచ్సీ వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారు



పల్నాడుజ్యోతి నివాస్ న్యూస్ ప్రతినిధి డబల్ బెడ్ రూములు కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరు అయిన డంపింగ్ యార్డ్ ప్రారంభించి గొప్పలు చెప్పడం హాస్యాస్పదంఅని 15 నెలల కాలంలో భద్రాచలం పట్టణం అభివృద్ధికి శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ఏం చూపిందనిపట్టణ ప్రజలకు ఇసుక కొరతకు ఎప్పుడు పరిష్కారం చూపుతారనికరకట్ట మధ్యలో ఆగినట్టేనా కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నిధులు తప్ప కాంగ్రెస్ కరకట్టకు ఒక రూపాయి ఇవ్వలేదని బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు భద్రాచల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో పాత్రికేయులతో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కొలిపోయారని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాము మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారుగత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని దాన్ని కూడా ప్రారంభించి మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని వెంకటాపురం మండలంలో ఇసుక లారీల లోడు తట్టుకోలేక మరో వంతెన కూలిపోయిందని కనీసం నూతనంగా వంతెనలు నిర్మాణానికి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడం లేదని డైవర్షన్ రోడ్లు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు కెసిఆర్ ప్రభుత్వంలో 38 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే పనులు మధ్యలోనే ఆగిపోయాయని కనీసం ఒక రూపాయి కూడా అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట మీద ఖర్చు చేయలేదని అన్నారు కేవలం గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు గత ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఏద్దేవా చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని అంతేగాని ఈ ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలపై దృష్టి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల పార్టీ సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,దుమ్ముగూడెం మండల నాయకులు బోల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్త మల్లేష్, భక్తుల నరసింహులు, అంబటి కర్ర కృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మొరాల డానియల్ ప్రదీప్,ఖాదర్, కొలిపాక శివ,మోహన్ రావు తదితరులు ఉన్నారు

# అమరావతి మండల తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు.




అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి మండల తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు 35 నుంచి 40 డిగ్రీలు నమోదు కావడంతో ప్రజలు దాహార్తికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు తాసిల్దార్ డానియల్ మంచినీటి సౌకర్యం కల్పించారు. మండలాల్లోని గ్రామాల నుండి వచ్చిన రైతులకు వేసవి దాహాన్ని తీర్చేందుకు మండల రెవెన్యూ కార్యాలయం వారు చలివేంద్రం ఏర్పాటు చేశారు. వచ్చిన రైతులు మట్టి కుండలో చల్లని నీళ్లు తాగి చాలా మంచి పని చేశారని మండల అధికారులను అభినందించారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రదర్శన, అవగాహన సదస్సు.




క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజలందరూ టీబి రహిత భారత్ కు సహకరించండి వైద్యాధికారులు ధనుష్, మహమ్మద్ షాద్, సిరి చందన అన్నారు. ప్రపంచ టీబి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరులో పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అమరావతి బస్టాండ్ మీదగా ఎన్టీరామారావు విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా సిబ్బంది టీబీ ఓడిపోతుంది-దేశం గెలుస్తుంది మన అందరి పంతం-టీబి అంతము వేయించు బీసీజీ టీకా -నిరోధించు టీబి రాక చేయి చేయి కలుపుదాం-టీబి ని తరిమికొడదాం పూర్తి కాలం మందులు వాడండి-టీబీ వ్యాధి నుండి విముక్తి పొందండి అంటూ నినాదాలు ఇచ్చారు. ప్రదర్శన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో వైద్య అధికారులు ధనుష్, షాద్, సిరి చందనలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబి వ్యాధి నివారణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని టీబి నివారణకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని ముఖ్యముగా పోషకాహార లోపం ఉన్నవారికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నదన్నారు. టీబి వ్యాధిగ్రస్తులు తగ్గినప్పుడు తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా గాలిలో సూక్ష్మ క్రిములు కలిగి టీబీ వ్యాధిని ఆరోగ్యం వ్యాపింప చేస్తారని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, దగ్గినప్పుడు కళ్ళే పడటం, దానితోపాటు రక్తం పడటం, తరచుగా జ్వరం రావడం, చాతిలో నొప్పి ఉండటం, అకారణంగా బరువు తగ్గటం, ఆకలి మందగించడం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. పైన పేర్కొన్న లక్షణాలు ఉన్నవారు తప్పక సమీపానుపత్రిని సందర్శించాలన్నారు. కొత్తగా గుర్తించిన రోగులు చికితాకాలం ఆరుమాసములు క్షయరోగి వారానికి 7 రోజులు చొప్పున ఆరు నెలలు మందులు క్రమం తప్పకుండా వేసుకుంటే వ్యాధి నయమవుతుందన్నారు.క్షయ రోజుకి పోషకాహారం తీసుకోవడానికి ప్రభుత్వం వారు నెలకు వెయ్యి రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 20 మంది క్షయ రోగులకు పౌష్టికాహారం కిట్ లను ఆరోగ్య కార్యకర్త హైమావతి వారి తండ్రి సూరే జయ రావు జ్ఞాపకార్థం ఆమె విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సిహెచ్ఓ సాంబశివరావు, సీనియర్ టీబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి సౌజన్య, ఆరోగ్య పర్యవేక్షకుడు శివుడు, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులో నిషేధిత ఔషధాలు

## - వసూల్ 'మత్తు' లో డ్రగ్ అధికారులు - శివసేన



గుంటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరు శివసేనపార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రములో మెడికల్ షాప్స్ పై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాప్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తనిఖీ బృందాలు నిషేధిత మందులను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, దీని వెనుక అధికార మరియు ప్రతిపక్ష నాయకుల హస్తం ఉందని శివసేనపార్టీ ఆరోపిస్తున్నారు .రాష్ట్రంలో మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా లో ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న అనేక మెడికల్ షాప్స్ ల్లో కాలం చెల్లిన ఇంజెక్షన్లు, మందులను అమ్ముతున్నప్పటికీ డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేయకుండా వసూల్ "మత్తు"లో ఉండి చూసి చూడనట్లుగా ప్రజల ఆరోగ్యానికి రక్షణ లేకుండా చేస్తున్నారని అటువంటి అధికారులున్నీ సస్పెండ్ చేయాలనీ శివసేనపార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.చట్టవిరుద్ద పనులకు పాల్పడుతున్న కారకులపై కేసులు నమోదు చేసి లైసెన్సును రద్దుచేయాలని రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రావు కోరారు.అదేవిధంగాఈగల్టీంఐజీరవికృష్ణకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .ఈకార్యక్రంలో జిల్లా అధ్యక్షకులు గోవిందసింగ్ ,రాష్ట్ర కార్యదర్శి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# దళితులకు స్మశాన వాటిక కేటాయించాలి

## ఆచంట నియోజవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ కి వినతి పత్రం అందజేసిన మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్



నివాస్ న్యూస్ప్రతినిధిపశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ/ ఆచంట :మార్చి 24: పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామంలో దశాబ్దాల కాలంగా దళితులకుస్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్ప రాజ్ అన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు పితాని సత్యనారాయణకి ఓడూరు సంబంధించి గట్టుపై దళితుల సమాధులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయని శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం పయనించాలని గతంలో మూడు రోజులు పాటు దీక్షలు చేశామని అధికారులు స్పందించి తాత్కాలికంగా గట్టును చూపించారు తప్ప ఇప్పుడు వరకు స్మశాన వాటికకు స్థలం ప్రభుత్వం కేటాయించకపోవడం దారుణమని నియోజవర్గ ఎమ్మెల్యే వీటిపై స్పందించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి దళితులకు స్మశాన వాటికను కేటాయించేలా కృషి చేయాలని అన్నారు మీ సందర్భంగా పితానిసత్యనారాయణ మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం దిశగా స్థలం కేటాయించి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోలాటి ప్రసాదరావు పెనుమంట్ర మండల అధ్యక్షులు కుసుమే వెంకటేశ్వరరావు, విప్పర్తి శ్రీను, పెదపూడి రాజారావు, మాత వెంకటేశ్వర్లు, ఏలేటి చిట్టిబాబు, కోట నాగేంద్ర, సాక శ్రీను , మురాల ధర్మరాజు, బత్తిన మధు, గద్దం రామారావు, పలివెల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడేది ?

## తీరని విద్యార్థుల దాహం

## నిబంధనలను బేకాతర్ చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు

## మౌలిక వసతులను పకడ్బందీగా అమలు చేయాలి

## సామాజిక కార్యకర్త కర్నె రవి



నివాస్ న్యూస్ ప్రతినిధి (మణుగూరు) మార్చి 24 విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు కనీస మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆయా ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులకుకనీససౌకర్యాలు

కల్పించాలని సామాజిక కార్యకర్త కర్నెరవిఅన్నారుఈసందర్భంగా

ఆయనమాట్లాడుతూవిద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పినపాక నియోజకవర్గం లో ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాలు

ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్‌నేషనల్, ఫౌండేషన్ వంటి తోక పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారని, ఆరోపించారు ఇలాంటి స్కూల్ లను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది కానీ తమను ఆపేది ఎవరన్నట్టు పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయన్నారు ఓవైపు యథేచ్చగా ఫీజులు వసూలు చేస్తున్నప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు కనీస వసతలు కల్పించడంలో విఫలమ

వుతున్నాయని అగ్రహం వ్యక్తం చేశారుప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదన్నారు ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రు

లకు కన్నీరే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పీజుల పేరుతో లక్షలు కుమ్మరిస్తున్నా సౌకర్యాలు మాత్రం కరువయ్య

యన్నారు కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల దాహం తీరడం లేదని పాఠశాలల్లో సౌకర్యాలు మేడిపండు చందంగా ఉన్నాయని పేర్కొన్నారు రోజంతా బడిలో గడిపే ఆడిపాడే విద్యార్థులకు ఇంటి నుంచి తెచ్చుకునే లీటరు మంచినీరు ఏ మాత్రం చాలడం లేదని,దీంతో పాఠశాలల్లో ఉన్న చేతిపంపులు, కుళాయిలు, వాటర్ ట్యాంకుల్లో రక్షితంకానినీటినేతాగుతున్నారనిదీంతో విద్యార్థులు పలు మార్లు జబ్బుల బారిన ఘటనలు ఉన్నాయన్నారు ఒకవైపు వేసవితో మండే ఎండలుఇరుకైన గదులలో విద్యార్థులకువేడినీరేఆధారమవుతుందని, సౌకర్యాలు కల్పించాల్సిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కనీసం స్పందించకుండా కూల్ వాటర్ ను కూడాఅందుబాటులో ఉంచకుండా విద్యార్థుల జీవితాల

తోచెలగాటమాడుతున్నాయన్నారు ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడే మచ్చుకైనా కనిపించడం లేదని ధ్వజమెత్తారుచాలా ప్రైవేటు పాఠశాలలకు సరైన భవనాలు ఉండటం లేదని అద్దెకు భవనాలతో గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయని,

కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ కూడా లేదని ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారుప్రతి ప్రవేట్ పాఠశాలలో బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నలోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయన్నారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలలో తనిఖీలు చేపట్టాలని, విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కలిపించాలని కర్నెరవి డిమాండ్ చేశారు

# ప్రతి ఎకరాకి సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి- మంత్రి సుభాష్



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి:రామచంద్రపురం, నియోజక వర్గం లో ప్రతి ఎకరాకి సాగునీరు అందించేలా అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, రైతులతో మంత్రి సమావేశమై రామచంద్రపురం నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం పంట పొలాలు ఈనిక దశలో ఉన్నాయని, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి ఎకరానికి సాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఒక్క ఎకరం కూడా ఎండడానికి వీలు లేదన్నారు.గతంలో డ్రైనేజీలు, కాలువలను పట్టించుకోకపోవడంతో గుర్రపు డెక్క,పూడిక తో నిండి అధ్వానంగా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైనేజీలు కాలువలను బాగు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.అధికారులు కూడా గతంతో పోలిస్తే ఇప్పుడు మెరుగ్గా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. రైతు 10 వేళ్ళు మట్టిలో పెడితేనే మన 5 వేళ్ళు నోట్లోకి వెళ్తాయని గుర్తు చేశారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు అధికారులకి రైతులకి మధ్య వారధిలా పని చేయాలన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు క్షేత్రస్థాయిలో ఎక్కడ నీరందడం లేదో గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల నుంచి గతంలో ఉన్న సమస్యలను అధిగమించి అందరూ కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఎక్కడో కొన్నిచోట్ల శివారు భూములకు నీరందకపోతే మండలమంతా సాగు నీరందడం లేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారని, అది తగదని హితవు పలికారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు మెరుగ్గా పనిచేస్తున్నాయని.. ఇంకా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం అందించే విధంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ, డ్రైన్స్ డీ ఈ పోచరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ కాజులూరు, రామచంద్రపురం, ఎర్ర పోతవరం,కోటిపల్లి అధ్యక్షులు ఎల్ కృష్ణ చైతన్య, ఎం.సత్యనారాయణ రెడ్డి, ఎన్.సుబ్రహ్మణ్యేశ్వర రావు , విజయరామరాజు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం- మనందరి పంతం




సోమల:నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమల మండలంలోని కందూరు సోమల పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి క్షయ వ్యాధి అంతం మనందరి పంతం అంటూ నినాదాలు చేశారు. రెండు వారాలపాటు రాత్రిపూట జ్వరం తగ్గనిదగ్గు గళ్ళ బరువుతగ్గడం నిద్రలేమి లాంటి వ్యాధి సూచనలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి గళ్ళ పరీక్షలు చేయించుకుని క్షయ వ్యాధిగా నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా అందించే క్షయ వ్యాధి నివారణ మందులు మాత్రలను తీసుకొనివ్యాధి నివారణ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయలక్ష్మి, నీలిమ, జయసింహ, ప్రదీప్, కుమార్ రెడ్డి, బాలాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతోంది



నాని గ్యాంగ్ లీడర్ సినిమా తో పాటు శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుల్ మోహన్. రెండు సినిమాల్లో కూడా చాలా పద్దతైన పక్కింటి అమ్మాయి పాత్రలో కనిపించి మెప్పించిన ఈ అమ్మడు తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. శివ కార్తికేయన్ తో డాక్టర్ మరియు డాన్ సినిమాల్లో నటించి సక్సెస్ లు దక్కించుకుంది. సినిమాల ఎంపిక విషయంలో ఈ అమ్మడు ఆచితూచి వ్యవహరిస్తుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం ఎక్కువే. ఈమె స్కిన్ షో విషయంలో కూడా పెద్దగా ఆసక్తి చూపించిన దాఖలాలు ఇప్పటి వరకు లేదు. కాని తాజా పరిణామాలు చూస్తుంటే ఈ గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతున్నట్లుగా అనిపిస్తుంది. ఆమద్య నడుము అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. హీరోయిన్ గా ఈ అమ్మడు గ్లామర్ పాత్రలు చేసేందుకు సిద్ధం అన్నట్టుగా ఆ ఫోటోలతో చెప్పకనే చెప్పింది. హీరోయిన్ గా ఇక ముందు చేయబోతున్న సినిమాల్లో ఒక మోస్తరు వరుకు అందాల ఆరబోత కు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా మరోసారి ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో తేల్చి చెప్పింది. ప్రియాంక తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో షర్ట్ బటన్స్ పూర్తిగా తీసేసి నడుము అందాన్ని చూపిస్తూ మతులు పోగొడుతోంది. సాదారణంగా ముద్దుగుమ్మలు స్కిన్ షో చేయకుండా అప్పుడప్పుడు ఇలా నడుము కనిపించి కనిపించకుండా ఎక్స్ పోజ్ చేసినా కూడా హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పుడ ప్రియాంక మోహన్ విషయంలో అదే జరుగుతుంది. ఈమె చిన్న ఎక్స్ పోజింగ్ కే అందాల డోస్ పెంచుతున్న ప్రియాంక అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కొందరు మాత్రం ప్రియాంక హాట్ గా కంటే కూడా క్యూట్ గానే ఎక్కువ అందంగా ఉంటుంది. అందుకే ముందు ముందు ఈ అమ్మడు హాట్ అందాలను షేర్ చేయవద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. మరి ఈ అమ్మడి ముందు ముందు అడుగులు ఎలా ఉంటాయో చూడాలి.

# కృతికి ఆరంభమే పాన్ ఇండియా ఆఫర్



కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే అసాధారణ స్టార్ డమ్ ని అందుకున్న తారలు కొందరున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ బ్యూటీ రష్మిక మందన ఈ కేటగిరీకి చెందుతుంది. ఆ తర్వాత మరో పేరు తెలుగు సినీసర్కిల్స్ లో ప్రముఖంగా వినిపిస్తోంది. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి మోస్ట్ లక్కీయెస్ట్ గాళ్! అంటూ ప్రశంసలు అందుకుంటోంది. ఈ బ్యూటీ ఉప్పెన తర్వాత వరుసగా పలు క్రేజీ చిత్రాలకు సంతకాలు చేసింది. ఇందులో వారియర్ లాంటి పాన్ ఇండియా సినిమా తనకే దక్కడం లక్కీ అని చెప్పాలి. ఇటీవల విడుదలైన ట్రైలర్ లో కృతి లుక్ ఎంతో క్యూట్ గా ఆకట్టుకుంది. నిజానికి కొందరికి టైమ్ అలా కలిసొచ్చేస్తుంది. కెరీర్ ఆరంభమే లింగుస్వామి లాంటి ప్రతిభావంతుడి నిర్దేశనంలో కృతి పాన్ ఇండియా నాయికగా పరిచయమైపోతోంది. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని సరసన కృతి శెట్టి కనిపించనుంది. లింగుసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. యుఏ సర్టిఫికేట్ ను పొందినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా 155 నిమిషాల నిడివితో ఉంటుందని.. ఇది మంచి రన్ టైమ్ అని కూడా చిత్రబృందం ధృవీకరించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నిర్మించిన ఈ ద్విభాషా చిత్రంలో ఆది పినిశెట్టి- అక్షర గౌడ- నదియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సౌండ్ ట్రాక్ లు అందించారు.

# ఆ మూడు రోజులు మధురమైనవి అంటున్న మిల్కీ బ్యూటీ!



పాల నురగ చాయతో మెరిసిపోయే మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా రంగంలోకి ప్రవేశించి దాదాపు 15 ఏళ్లు దాటిపోయింది. మంచు మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్ హీరోగా శ్రీ చిత్రంలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ ఆ తర్వాత టాలీవుడ్ లో స్టార్ హీరోలందరితో నటించింది. ఇక మెగా హీరోలందరితో నటించిన రికార్డు తమన్నా పేరు మీదే ఉంది. మెగాస్టార్ చిరంజీవి (సైరా) పవన్ కల్యాణ్ (కెమెరామెన్ గంగతో రాంబాబు) వరుణ్ తేజ్ (ఎఫ్ 3) రామ్ చరణ్ (రచ్చ) అల్లు అర్జున్ (బద్రీనాథ్) ఇలా మెగా హీరోలతో ఆడిపాడింది.. ఈ భామ. వీరు మాత్రమే కాకుండా టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ తమన్నా నటించింది. కాగా తమన్నా ఓవైపు సినిమాలు వెబ్ సిరీసుల్లో మరోవైపు ఐటెమ్ సాంగులకు కూడా ఓకే అంటోంది. దాదాపు ఆమె కెరీర్ ఎండింగ్ కు చేరుకుంది. ఈ నేపథ్యంలో దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే రీతిలో వచ్చిన ప్రతి ఆఫర్ కు సై అంటోంది. అలాగే మరోవైపు ఈ భామకు ఆధ్యాత్మిక చింతన కూడా ఎక్కువే. ఇటీవల కాలంలో గుళ్లూ గోపురాలు శక్తి పీఠాలు అంటూ సందర్శనలు చేస్తోంది. తన తోటి హీరోయిన్లు.. సమంత నయనతారలు ఈ దేవాలయాల సందర్శనలో మిల్కీ బ్యూటీకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతవరకు పెళ్లి ఊసెత్తని తమన్నాషూటింగ్ విరామ సమయంలో ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటోంది. అంతేకాదు ఇటీవల హిమాలయ ప్రాంతాలను కూడా చుట్టివచ్చింది.

## నివాస్ న్యూస్ సినిమా

# సౌందర్యలో ఎన్నటికీ తరగని నిధులు అవే



రాంచీ డైరీస్- రక్తాంచల్ వెబ్ సిరీస్ లతో పాపులరైన బ్యూటీ సౌందర్య శర్మ. దిల్లీ టు గల్లీ ఈ భామకు భారీ ఫాలోయింగ్ పెరిగింది అంటే ఆ రెండు సిరీస్ లు కారణం. నటిగా మరో లెవల్ చూపించిన ఈ బ్యూటీ నిజానికి యాక్టర్ కాబోయి డాక్టర్ అయిన తన మామ్ ఇచ్చిన స్ఫూర్తితో సినీరంగంలో అడుగుపెట్టింది. ఇక ఇటీవలి కాలంలో బాలీవుడ్ లో బిగ్ రేంజ్ చూపించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పంతం పట్టుదలతో ఎంత దూరం అయినా వెళ్లేందుకు సౌందర్య శర్మ వెనకాడదు. పోటీ ప్రపంచంలో తనని తాను ఆవిష్కరించుకునేందుకు వైవిధ్యమైన ప్లాన్ తో దూసుకెళుతోంది. అనుపమ్ ఖేర్ నిర్మించిన రాంచీ డైరీస్ తో తెరకు పరిచయమైన సౌందర్య శర్మ నటిగా తన పాత్రను పోషించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత రక్తాంచల్ రెండు భాగాల్లో నటించింది.